## RISE KRISHNA SAI PRAKASAM GROUP OF INSTITUTIONS::ONGOLE

(Approved by AICTE-NEW DELHI, Affiliated to JNTUK KAKINADA)
(An ISO 9001:2015 certified Institute, NBA accredited for B.Tech. in CE, EEE, ME and ECE)
NH-16, Valluru,-523272, Ongole, Prakasam District, A.P

# Report on Sankranthi Sambaralu

12th Jan 2022

The colours of festivity are exuberant on the occasion of pongal, with the vibrant participation of students in various cultural and sports activities viz. kabaddi, drawing, shot put, disc throw, kolatam, and rangoli. In addition to the cultural events, the inherent skills of students in the area of Quiz, elocution and essay writing are explored with the competitions, during the eve of sankranthi .RAGA ,RISE ARENA FOR GIRLS ADVANCEMENT, a women forum of RISE group has organized these events as a part of sankranthi sambaralu to celebrate the tradition and culture of Indian festivals and also to facilitate studenta get relieved from the hectic ac ademic schedules.



7 లో...

సాంప్రదాయ దుస్తులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు

పండుగ విశిష్టతను చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రత్యేక ఆకర్షణగా భోగి మంటలు, వీధి నాటకం, గంగిరెద్దు నృత్యం, చిలక జోస్యం, గాలిపటాల విన్యాసం

ఆటల పోటీల విజేతలకు శిద్దా హనుమంతరావు, శిద్దా సూర్యకుమారి బహుమతులు ప్రదానం

'రైజ్'లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

PRAKASAM POLICE

12 లో..

పోలీసు క్వార్టర్స్‌లో సంక్రాంతి సంబరాలు

7 లో..

పథకాల పేరుతో పేదల సొమ్ము స్వాహా

సూర్య ప్రకాశం

Wed, 12 January 2022
epaper.suryaa.com/c/65551915












## రైజ్‌లో ఘనంగా సంక్రాంతి సంబరాలు

సాంప్రదాయ దుస్తులతో విద్యార్థులు, ఉపాధ్యాయులు - పండుగ విశిష్టతను చాటేలా సాంస్కృతిక కార్యక్రమాలు

ప్రత్యేక ఆకర్షణగా భోగి మంటలు, వీధి నాటకం, గంగిరెద్దు నృత్యం, చిలక జోస్యం, గాలిపటాల విన్యాసం

ఆటల పోటీల విజేతలకు శిద్ధా హనుమంతరావు, శిద్ధా సూర్యకుమారి బహుమతులు ప్రదానం

ఒంగోలు, మేజర్‌న్యూస్: సంస్కృతి, సాంప్రదాయాల విశ్లేషణ ద్వారా విద్యార్థులు విలువైన జ్ఞానాన్ని పొందే అవకాశం ఉందని రైజ్ కృష్ణసాయి గ్రూప్ ఆఫ్ ఇన్‌స్టిట్యూషన్స్ కార్యదర్శి శిద్దా హనుమంతరావు పేర్కొన్నారు. సంస్కృతి పట్ల లోతైన అవగాహన కలిగినవారికి సహనం, ఆసక్తి వంటి గుణాలు అలవడతాయని ఆయన తెలిపారు. మంగళవారం రైజ్ కృష్ణసాయి గ్రూప్ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన ఎత్నిక్ డే కార్యక్రమాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. విద్యార్థులు సాంప్రదాయ దుస్తులు ధరించి ఎత్నిక్ డే కార్యక్రమాల్లో పాల్గొనడం అభినందనీయమని హనుమంతరావు తెలిపారు. రాగ సంస్థ ఆధ్వర్యంలో ఎత్నిక్ డే సంబురాలు ఘనంగా జరుగుతున్నాయని రైజ్ కృష్ణసాయి వైస్ చైర్మన్ శిద్దా సూర్యప్రకాష్‌రావు అభినందించారు. సంక్రాంతి పర్వదిన సందర్భంగా విద్యార్థులకు సంస్కృతి పట్ల ప్రత్యేక అవగాహన కల్పించాలన్న ఉద్దేశంతో ఎత్నిక్ డేను నిర్వహిస్తున్నట్టు రైజ్ ఆనరబుల్ చైర్మన్ ఇస్కాల చిన రంగమన్నార్ తెలియజేశారు. ఎత్నిక్ డే సంబురాలలో గ్రామీణ వాతావరణం ప్రధాన అంశంగా అవతరించింది. భోగి మంటలు, వీధి నాటకం, గంగిరెద్దు నృత్యం, చిలక జోస్యం, గ్రామీణ మిఠాయి తినుబండారాలు, గాలిపటాల విన్యాసం కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. స్వాగత నృత్యం, కోలాటం, కర్రసాము వంటి కార్యక్రమాలతో విద్యార్థులు ప్రేక్షకులను అలరించారు.





విద్యార్థులు, ఉపాధ్యాయులందరూ సంప్రదాయ వస్త్రధారణతో ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వివిధ పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు శిద్దా సూర్యకుమారి, శిద్దా భరత్, శిద్దా పుష్పలత, శోభారాణి, బహుమతి ప్రదానం చేశారు. విద్యార్థినుల వికాసం కోసం ప్రత్యేకంగా ఏర్పడిన రాగ సంస్థ ద్వారా భవిష్యత్తులో






మరెన్నో కార్యక్రమాలు చేపట్టనున్నట్టు రాగ ప్రధాన సలహాదారు ప్రవళిక తెలియజేశారు. ఎత్నిక్ డే కార్యక్రమాలలో రైజ్ గ్రూప్ డైరెక్టర్ డాక్టర్ ఎ.వి.భాస్కరరావు, ప్రిన్సిపల్స్ డాక్టర్ కె.వి.సుబ్రహ్మణ్యం, జె.వి.రమేష్‌బాబు, విభాగాధిపతులు, తదితరులు పాల్గొన్నారు.

Wed, 12 January 2022
epaper.suryaa.com/c/65552009

ABN ఆంధ్రజ్యోతి

## రైజ్‌లో సంక్రాంతి సంబరాలు

ఒంగోలు విద్య, జనవరి 11 : ఒంగోలులోని రైజ్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం రాగా సంస్థ ఆధ్వర్యంలో సంక్రాంతి సంబరాలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, అధ్యాపకులు సంప్రదాయ దుస్తులు ధరించి వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం రైజ్ విద్యాసంస్థల కార్యదర్శి శిద్దా హనుమంతరావు మాట్లాడుతూ సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలన్నారు. కాగా బోగిమంటలు, వీధినాటకం, గంగిరెద్దు నృత్యం, గ్రామీణ తినుబండారాలు, గాలిపటాలు విన్యాసాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విద్యార్థులు సాంస్కృతి కార్యక్రమాలు నిర్వహించి విజేతలకు బహుమతుల ప్రదానం చేశారు. కార్యక్రమంలో చైర్మన్ ఇస్కాల చినరంగమన్నార్, వైస్‌చైర్మన్ శిద్దా సూర్యప్రకాశరావు, శిద్దా



బోగి మంటను వెలిగిస్తున్న కళాశాల నిర్వాహకులు

సూర్యకుమారి, శిద్దా భరత్, పుష్పలత, శోభారాణి, ప్రవణిక, డైరెక్టర్లు ఏవీ.భాస్కరావు, ప్రిన్సిపాళ్లు కేవీ.సుబ్రమణ్యం, జేవీ.సురేష్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

Date : 12/01/2022 EditionName : Prakasam PageNo : 9

# RISE KRISHNA SAI PRAKASAM GROUP OF INSTITUTIONS::ONGOLE

(Approved by AICTE-NEW DELHI, Affiliated to JNTUK KAKINADA)
(An ISO 9001:2015 certified Institute, NBA accredited for B.Tech. in CE, EEE, ME and ECE)
NH-16, Valluru,-523272, Ongole, Prakasam District, A.P

ఈనాడు
epaper.eenadu.net



## ప్రకాశించిన సంస్కృతి

విద్యాలయాల్లో సంక్రాంతి సంబరాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. రైజ్ కృష్ణసాయి ఇంజినీరింగ్ కళాశాలలో మంగళవారం నిర్వహించిన సంప్రదాయ కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. పండగకు దర్పణం పట్టేలా విద్యార్థినులు ఇలా ఆకట్టుకున్నారు.

– న్యూస్‌టుడే, ఒంగోలు నగరం

క్రీడా సంక్రాంతి

Date : 12/01/2022 EditionName : ANDHRA PRADESH( PRAKASAM )
PageNo : Page 01